


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

మంగళవారం,13 మే 2025 | 8 పేజీలు


## వైసీపీ నాయకులకు
# మతిభ్రమించింది

- అధికారం లేక.. లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు
- కూటమి ప్రభుత్వ అభివృద్ధి చూడలేక అసత్య ప్రచారాలు
- స్కాముల కోసం మీరు మాట్లాడుతున్నారా...
- స్కాములుకు కేరాఫ్ అడ్రస్ వైసీపీ పార్టీనే
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ మండిపాటు



**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో**

గత వైసిపిఐదేళ్ల పాలనలో అన్ని స్కాములే.. ఏనాడైనా అభివృద్ధి పట్టించుకున్నారా.. అధికారం కోల్పోవడంతో వైసీపీనాయకులు మతిభ్రమించి మాట్లాడు తున్నారంటూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వైసీపీ నాయకులపై మండిపడ్డారు.సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వ పాలన, కుట్టు మిషన్ల శిక్షణపై చేసిన విమర్శలను తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం చూసి ఓర్వలేక వైసిపి నాయకులు కావాలనే కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విరుచుకుపడ్డారు. మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు, వారికి స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వలో కుట్టు మిషన్ శిక్షణ ఏర్పాటు చేసిందని, శిక్షణ పేరుతో కూటమి ప్రభుత్వం రాష్టంలో 170 కోట్లు దోచుకునేందుకు స్కాంవేశారంటూ కొంత మంది వైసిపి నాయకులు ఆరోపణలు చేయడం చేతగానితనమని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించిన వైసిపి పార్టీ కోసం ప్రజలందరికీ తెలుసని, నిరాధారమైన,పనికిమాలినఆరోపణలుచేస్తే సహించబోమని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది మాసాల్లోనే మహిళాభివృద్ధి కోసం, వారి కాళ్లపై వారు నిలబడి, ఆర్థిక పరిపుష్టి సాధించేందుకు మహిళా ఉచిత కుట్టు మిషన్ల శిక్షణ ప్రారంభించిందని, ఈ మంచి కార్యక్రమాన్ని

- తరువాయి 2లో..



## ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు...

**-రూ.50 లక్షలతో బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్‌కు భూమి పూజ చేసిన మంత్రి సుభాష్**

**కాజులూరు, మేజర్‌న్యూస్ :** కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిల్లోను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాయని రాష్ట్రకార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. సోమవారం కాజులూరు మండలం దుగ్గుదూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రూ. 50 లక్షలతో నిర్మించనున్న బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ (వైరాలజీ ల్యాబ్) భవన నిర్మాణానికి సోమవారం

- తరువాయి 2లో..

## వైద్య రంగంలో నర్సుల సేవలు ప్రశంసనీయం

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- ప్రశంసనీయ సేవలు అందించిన ఎనిమిది మందికి సత్కారం



**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా పిఠాపురం నియోజకవర్గానికి చెందిన ప్రభుత్వ స్టాఫ్ నర్సులతో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. వైద్య రంగంలో నర్సులు అందిస్తున్న సేవలు అనన్య సామాన్యమని, ఫ్లోరెన్స్ నైటింగేల్ స్ఫూర్తితో... రోగులకు స్వస్థత కలిగేలా వృత్తికి గౌరవాన్ని తీసుకువస్తున్నారని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కొనియాడారు.నిస్వార్థంగా అందించే సేవలు

- తరువాయి 2లో..

# కన్నతల్లే కడతేర్చింది..

- మానవత్వం మరిచి కర్కశంగా వ్యవహరించి కసాయిగా మారింది
- పొత్తిళ్లలో ఐదు నెలల పసికందును గొంతు నులిమి చంపేసింది
- ఆ కసాయి తల్లికి ఆమె తల్లి కూడా సహకరించింది
- పోలీసులను పక్కదారి పట్టించేందుకు క్షుద్ర పూజల నాటకమాడిన తల్లి,కూతురు



**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** కన్నతల్లే కడతేర్చింది, మానవత్వం మరిచి కర్కశంగా వ్యవహరించి కసాయిగా మారి పొత్తిళ్లలో ముక్కు పచ్చలారని ఐదు నెలల పసికందును గొంతు నులిమి చంపేసింది.ఆ కసాయి తల్లికి ఆమెతల్లి కూడా సహకరించింది. కొద్ది రోజుల క్రితం పిఠాపురం పట్టణం స్థానిక జగ్గయ్య చెరువు కాలనీలో సంచలనం

- తరువాయి 2లో..

# కలెక్టరేట్‌లో 159 అర్జీల స్వీకరణ

- -రెవెన్యూ 75,పంచాయతీ రాజ్ 25, పోలీస్ 14, ఇతర శాఖలు 45
- -జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను పరిష్కరించే క్రమంలో సమయపాలన కచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడంతో పాటు సంబంధిత డివిజన్, మండల స్థాయి అధికారులకు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశాలను ఇచ్చారు.ఈ సందర్భంగా

- తరువాయి 2లో..

# రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా చోళ్ల బొజ్జిరెడ్డి

## - ఏజెన్సీలో గిరిజనులు హర్షం





**రంపచోడవరం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ గా బీజేపీ సీనియర్ నాయకులు చోళ్ల బొజ్జిరెడ్డిను కూటమి ప్రభుత్వం నియమించడంపై గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాజ్యాంగ పరంగా జ్యూడిషియల్ అధికారాలు కలిగిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ పదవికి చోళ్ల బొజ్జిరెడ్డిను నియమించడం జరిగింది. రంపచోడవరం ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు చోళ్ల బొజ్జి రెడ్డిను కూటమి ప్రభుత్వం నియమించింది. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం బోలగొండ గ్రామానికి చెందిన ఎస్టీ కొండరెడ్డి తెగకు చెందిన బొజ్జిరెడ్డి గిరిజన నాయకులుగా ఏజెన్సీ ప్రాంతంలో చాలాకాలంగా గిరిజనులుకోసం,వారి సమస్యలపై పని చేస్తున్నారు. రంపచోడవరం ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ శాఖలో ఉపాధ్యాయునిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి, గిరిజన ప్రాంతంలో చాలా గ్రామాల్లోని పాఠశాలల్లో ఆయన పనిచేశారు. అలాగే ఆర్.ఎస్.ఎస్.లో ఉంటూ ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి 2009 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరుపున రంపచోడవరం ఎస్టీ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. అనంతరం బీజేపీ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ ప్రస్తుతంబీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలో బీజేపీ కి కేటాయించాల్సిన నామినేటెడ్ పదవుల్లో భాగంగా ఎస్టీ కమిషన్ చైర్మన్ పదవిలో చోళ్ల బొజ్జి రెడ్డి ను కూటమి ప్రభుత్వం నియమించడం జరిగింది.పార్టీలో బొజ్జిరెడ్డి సేవలు గుర్తించి రాజ్యాంగబద్ధమైన పదవి అప్పగించడంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి, రాష్ట్ర బీజేపీ పార్టీఅధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరికి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకు పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజన హక్కుల పరిరక్షణ కోసం, అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఎస్టీ నియోజకవర్గం పరిధిలోని ప్రజలు అభివృద్ధికిపాటు పడతామన్నారు. రంపచోడవరంలో పలువురు కూటమి నాయకులు రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జిరెడ్డిని కలిసి అభినందనలు తెలిపారు.

ఇప్పటివరకు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగిన సోళ్ల బొజ్జిరెడ్డి 2009 అసెంబ్లీ ఎన్నికలలో రంపచోడవరం ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గం నుండి బీజేపీ అభ్యర్థి గా బరిలోకి దిగారు. ఆంధ్రప్రదేశ్‌లో ఓటు బ్యాంకు పెద్దగా లేని బీజేపీ పార్టీ తరుపున పోటీలో వద్దని చాలా మంది వారించినా ఆయన వెనుకడుగు వేయకుండా రాజకీయాల్లో కొనసాగుతూ నాయకుని ఎదిగారు. ఉపాధ్యాయ వృత్తి నుండి వచ్చిన ఆయన పదవీ విరమణ అనంతరం మళ్ళీ బీజేపీ లో చేరి క్రియాశీలకంగా పని చేస్తూ తక్కువ కాలంలోనే బీజేపీ అధిష్టానం వద్ద మంచి గుర్తింపు పొందారు. పని పట్ల అంకిత భావంతో పనిచేసిన బొజ్జిరెడ్డి మరలా 2019 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసారు. ఆతర్వాత 2024 అసెంబ్లీ ఎన్నికలలో కూటమి అభ్యర్థి గెలుపుకు కృషి చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత నామినేటెడ్ పదవులు పంపకంలో భాగంగా బీజేపీకి ఎస్టీ కమిషన్ చైర్మన్ పదవి దక్కింది. చోళ్ల బొజ్జి రెడ్డి సేవలను గుర్తించిన బీజేపీ అధిష్టానం క్యాబినెట్ హోదా కలిగిన రాష్ట్ర స్థాయి పదవి ఎస్టీ కమిషన్ చైర్మన్ పదవితో సముచిత స్థానం కల్పించింది.

## వైద్య రంగంలో నర్సుల సేవలు ప్రశంసనీయం

మొదటిపేజీ తరువాయి

వెలకట్టలేనివని, నర్సుల చేతి స్పర్శకూడా రోగిలో మానసిక స్థైర్యాన్ని, సాంత్వన కలిగిస్తుంద ˆన్నారు.అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న స్టాఫ్ నర్సులతో సమావేశం అయ్యారు.నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రశంసనీయ సేవలు అందించిన ఎనిమిది మంది స్టాఫ్ నర్సులను సత్కరించారు.వారిసమస్యలుఅడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... "విధి నిర్వహణలో ఎంతో మంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరువలేనివని, మీరు పడే శ్రమ, కష్టం నాకు తెలుసన్నారు. కోవిడ్ సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా మీరు విధులు నిర్వర్తించిన విధానం మరువలేమన్నారు. ఇటీవల సింగపూర్ లో నా కుమారుడు మార్క్‌శంకర్ ప్రమాదానికి గురైనప్పుడు ఆసుపత్రి లో ఉన్న సమయంలో అక్కడ నర్సులు చేసిన సేవలు చూసినప్పుడు మరోసారి మీకష్టం గుర్తుకువచ్చిందని, మిమ్మల్ని కలసి మీరు అందించే సేవలు మరచిపోలేనివి అని చెప్పి కృతజ్ఞతలు చెప్పాలను కున్నానని, అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మిమ్మల్ని కలిసే అవకాశం రావడం ఆనందాన్నిచ్చిందని పవన్ కళ్యాణ్ తెలిపారు. నా దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్తామని, మీ సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## కలెక్టరేట్‌లో 159 అర్జీల స్వీకరణ

మొదటిపేజీ తరువాయి

జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ... ప్రజలు కేంద్రం గా పాలన కొనసాగాలనే ఉద్దేశ్యంతో ,పాలనా ప్రక్రియలో "ప్రజలకు ప్రథమ స్థానం" కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం "స్వర్ణఆంధ్రసంకల్పం"కార్యక్రమం చేపడుతోందని చెప్పారు. ఇందుకు సంబంధించి సమగ్ర కార్యాచరణ రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా...క్షేత్ర స్థాయిలో వాస్తవాలని ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి సీనియర్ అఖిల భారత సర్వీస్ అధికారులు మూడు రోజులు పర్యటనలను చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ పర్యటన ల్లో ప్రజల తో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకుంటారని చెప్పారు. సోమవారం జరిగిన పీజీఆర్‌ఎస్ లో 159 అర్జీలు స్వీకరించగా, రెవెన్యూ శాఖ వి 75 , పంచాయతీ రాజ్ 25 , పోలీస్ 14 , ఇతర శాఖలకు సంబంధించిన 45 అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. జవాబుదారీతనం కలిగి ఉండాలని, అర్జీల పరిష్కార విషయంలో చొరవ చూపాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. 24 గంటల్లో పరిష్కారించాల్సినవి 5,48 గంటల్లో పరిష్కరించాల్సినవి 35, 72 గంటల్లో పరిష్కారం చెయ్యాల్సినవి 16 ఉన్నాయన్నారు. రీ ఓపెన్ చేసినవి 137 ఉన్నాయని, క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి పరిష్కారం సాధ్యం కాని వాటి విషయంలో అర్జీదారుకు సమగ్ర అవగాహన కల్పించడం పై దృష్టి పెట్టాల్సి ఉంటుందన్నారు. పరిష్కారం అయ్యే వాటి విషయంలో ఖచ్చితత్వం జవాబుదారీతనం కలిగి ఉండాలనీ కోరారు.

## ద్రాక్షారామం భీమేశ్వర స్వామిని దర్శించుకున్న కార్తికేయ మిశ్రా



**ద్రాక్షారామం,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కార్యదర్శి కార్తికేయ మిశ్రా కుటుంబ సమేతంగా ద్రాక్షారామం మాణిక్యంబ సమేత భీమేశ్వర స్వామివారిని సోమవారం దర్శించుకున్నారు. దేవాలయ సహాయ కమిషనర్ అల్లు వెంకట దుర్గ భవాని, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఆలయ మర్యాదలతో స్వాగతంపలికారు.అనంతరం వేదాశీర్వచనం పొందారు.ఈకార్యక్రమంలో రామచంద్రపురం ఆర్డీఓ డి.అఖిల, రామచంద్రపురం ఎమ్మార్వో బి.మృత్యుంజయ రావు ద్రాక్షారామం ఎస్ఐ ఉన్నారు.

## నరసింహుడి సేవలో హైకోర్టు జడ్జి



**సఖినేటిపల్లి,మేజర్‌న్యూస్ :** సఖినేటిపల్లి మండలం అంతర్వేదిలో వేంచేసి ఉన్న రాష్ట్రవ్యాప్త ప్రసిద్ధ పుణ్యక్షేత్రం లక్ష్మీ నరసింహ స్వామివారిని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జికిరణ్మయిసోమవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ఆలయానికి విచ్చేసిన వారికిఆలయఅధికారులు,అర్చకులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనం అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం అందించారు.

## వైసీపీ నాయకులకు మతిభ్రమించింది

మొదటిపేజీ తరువాయి

కూడా రాజకీయం చేసే కుటిల బుద్ధి వారికి తగదని హెచ్చరించారు. ప్రతి ఏటా లక్షా 75 వేల మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేసే లక్ష్యంగా పలు ఉపాధి శిక్షణ కార్యక్రమాలు చేపట్టగా, మహిళల పేరుతో శిక్షణా నిధులు దోపిడీకు ప్రయత్నిస్తున్నారని ఆరోపణలు చేయడం నీతిమాలిన చర్య అని ఖండించారు. కుట్టు మిషన్ల శిక్షణలో నిధులు స్కామ్ చేసినట్టుఆధారాలు ఉంటే రుజువు చేయాలని సవాల్ చేశారు.వాస్తవాలు తెలియకుండా అసత్య ఆరోపణలు చేస్తే తగిన విధంగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఇకనైనా అభివృద్ధికి ఆటంకం కలిగించే అసత్య ప్రేలాపనలు మానుకోవాలని మంత్రి సుభాష్ హెచ్చరించారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు...

మొదటిపేజీ తరువాయి

భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు, వారి జీవన ప్రమాణాలు పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం తొలి దశలో 168 బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్స్ మంజూరు చేసిందన్నారు. ఆ యూనిట్స్ నెలకొల్పడం ద్వారా గతం కంటే మెరుగ్గా అన్ని రకాల వైద్య, రక్త పరీక్షలు 24 గంటల లోపు అందుతాయి అన్నారు . గత కరోనా సమయంలో కొన్ని పరీక్షలు చేసేందుకు ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ఈ వైరాలజీ ల్యాబ్ ద్వారా సత్వర సేవలు, సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయన్నారు.అలాగే వైద్య రంగానికి కూటమి ప్రభుత్వం తగినన్ని నిధులు మంజూరు చేసిందన్నారు. పరిసర గ్రామాల ప్రజలు ఈ సేవలను వినియోగించుకుని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని మంత్రి సుభాష్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఎంహెచ్వో ఆర్ రమేష్, ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వై సుప్రియ, డాక్టర్ జి. స్వాతి, పలువురు కూటమి పార్టీ నాయకులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కన్నతల్లే కడతేర్చింది..

మొదటిపేజీ తరువాయి

కలిగించిన ఐదు నెలల పసికందు హత్య ఘటనలో తల్లే నిందితురాలని పోలీసులు తేల్చారు. పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్, పట్టణ ఎస్సై వి. మణికుమార్ తో కలిసి పట్టణ పోలీస్ స్టేషన్లో పాత్రికేయ సమావేశం నిర్వహించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...పిఠాపురం పట్టణం జగ్గయ్య చెరువులో ఈ నెల అనగా 6 మే 2025వ తేదీ అర్ధరాత్రి సమయంలో ఐదు నెలల వయసు గల తన కుమార్తె పెదపాటి యశ్విత ను హత్య చేసి నూతిలో పడవేసినారని పాప తండ్రి పెదపాటి సతీష్ ఇచ్చిన ఫిర్యాదుపై పిఠాపురం పట్టణ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 99/2025, యు/సెక్షన్ 103(1) ఆర్/ డబ్ల్యూ 3(5) బిఎన్ఎస్ గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామన్నారు. కాకినాడ జిల్లా ఎస్.పి. బిందు మాధవ్ ఆధ్వర్యంలో... సబ్-డివిజనల్ పోలిస్ అధికారి దేవరాజ్ పాటిల్ మిశ్రా పర్యవేక్షణలో 3 బృందాలను ఏర్పాటుచేసి ముద్దాయిల కోసం గాలించి ది.11మే 2025న సాయంత్రం ముద్దాయిలను అరెస్టు చేయడమైనదన్నారు. ఈ కేసులో చనిపోయిన యస్విత తల్లి అయిన పసుపులేటి శైలజ (అ) పెదపాటి శైలజ నరసింగపురం గ్రామానికి చెందిన పెదపాటిసతీష్‌ను ప్రేమించి,ఇరు కుటుంబాలకు ఇష్టం లేకుండా ఇంటి నుండి వెళ్లిపోయి వివాహం చేసుకున్నదని, 2024లో వారికి పాప యస్మిత జన్మించినదని, శైలజ వివాహం అయినప్పటినుండి తన భర్త వాళ్ళ అత్తగారింటికి ఇప్పటి వరకు తీసుకెళ్ళలేదని, పాప పుట్టిన తర్వాత భర్త కుటుంభ సభ్యులు, బంధువులెవ్వరూ తన కూతురు యస్వితను చూడటానికి రాలేదని, మరియు తన భర్త కూడా తనతో మునుపటిలా సఖ్యతగా ఉండడం లేదని, తన తల్లిదండ్రులు చూసిన సంభందం కాదని వేరే కులానికి చెందిన సతీష్ ను వివాహం చేసుకోవడం, ఆమె తల్లి పసుపులేటి అన్నవరంకు మొదటినుండీ ఇష్టం లేకపోవడంతో... సతీష్‌కు పుట్టిన యస్వితను అడ్డు తొలగిస్తే శైలజకు రెండో పెళ్లి చేయవచ్చునే ఉద్దేశంతో వారు ఉన్నట్లు తెలిపారు. తల్లి, కూతురు కలిసి ఈ నెల 6వ తేదీ అర్ధరాత్రి దాటిన తర్వాత 5 నెలల వయసు గల యస్వితను వారి ఇంటిలో పీక నొక్కి చంపివేసి, వాళ్ళ ఇంటి వెనక అడ్డాల కుమారికి గల నీటి బావిలో పడవేసారన్నారు. అనంతరం సదరు హత్యను కప్పిపుచ్చుటకు, వారి పాపను ఎవరో మాంత్రికుడు చేతబడి చేసి చంపి ఉంటారని నమ్మించి కేసును తప్పుదోవ పట్టించడానికి, వారి గుమ్మం ముందు పసుపు, కుంకుమ, నిమ్మకాయ పెట్టారన్నారు. పసిపాపను హత్య చేసిన ముద్దాయిలు ఏ-1) పసుపులేటి అన్నవరం(38), ఏ-2) పసుపులేటి శైలజ అనే పెదపాటి శైలజ(19)లను కోర్టులో హాజరు పరచడం జరుగుతుందన్నారు.

# రీఓపెన్ కి ఆస్కారం లేకుండా సమస్యలు పరిష్కారం



## – జిల్లా రెవెన్యూ అధికారి రాజకుమారి

**అమలాపురం,మేజర్‌న్యూస్** : ప్రజా సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి గ్రీవెన్స్ కార్యక్రమంలో అందే అర్జీలను నాణ్యతతో రీఓపెన్‌కు ఆస్కారం లేకుండా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి బివిఎల్ఎన్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం అమలాపురం కలెక్టరేట్లోని గోదావరి భవన్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బివిఎల్ఎన్ రాజకుమారి, పిడి డ్వామా మధుసూదన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణమూర్తి, జి ఎస్ డబ్ల్యు ఎస్ ఇన్చార్జి నోడల్ ఆఫీసర్ ఎస్.టి.వి.రాజేశ్వరరావు, కలెక్టరేట్ ఏఓ విశ్వేశ్వరరావు అర్జీదారుల నుండి సుమారుగా 215 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలను నిర్ణీత గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. జిల్లా అధికారులందరూ గ్రీవెన్స్ అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి తప్పకుండా వ్యక్తిగతంగా అర్జీలను ఓపెన్ చేసి చూడాలన్నారు. వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి అవగాహన చేసుకోవడం, క్షేత్రస్థాయిలో అర్జీదారుని వద్దకు వెళ్లి సమస్య గురించి మాట్లాడడం, సమస్యను పరిష్కరించలేని పక్షంలో అందుకు గల కారణాలను అర్జీదారులకు వివరించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రస్థాయిలో ఆడిట్ టీములు అర్జీదారులకు ఫోన్ చేసి అర్జీల పరిష్కారం పై సంతృప్తి చెందారా లేదా అన్న విషయాన్ని అడిగి తెలుసుకుంటున్నారని.. అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలని డిఆర్ఓ ఆదేశించారు. మండల, డివిజన్ స్థాయిలో కూడా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని.. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు జిల్లా కేంద్రానికి రావలసిన అవసరం లేకుండా ఆయా మండల, డివిజన్ కేంద్రాలలో అర్జీలను సమర్పించి పరిష్కార మార్గాలు పొందొచ్చన్నారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపీసీ డి.మమ్మీ, జిల్లా వ్యవసాయ అధికారి బోసుబాబు, డిసిహెచ్ఎస్ కార్తీక్, డిఎంహెచ్ఓ దుర్గారావు దొర, డిపిఓ శాంత లక్ష్మి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ టి.ప్రసాద్, ఎస్ఈ పిఆర్ రామకృష్ణారెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి ఉదయభాస్కర్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి మార్గ నిర్దేశకుడు గౌతమ బుద్ధుడు

కాకినాడ, మేజర్ న్యూస్ : మనిషిని సరైన మార్గంలో నడిపించడం ద్వారా సమాజానికి, ప్రపంచానికి దమ్మపదం సూచించిన మహనీయుడు గౌతమ బుద్ధుడని విశ్రాంతి ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో బుద్ధ భగవానుని జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకు కనుమరుగవుతున్న శాంతి, సోదర భావం, సమానత్వంలను పెంపొందించుకోవడానికి బుద్ధిని మార్గమే ఆచరణీయమని అన్నారు. దుఃఖానికి మూలం భయం, ఆశ, ద్వేషం, క్రోదం అని ప్రపంచానికి బోధించారని అన్నారు.

తన అనుభవ జ్ఞానంతో ప్రపంచం సుఖశాంతులతో వెలసిల్లే మార్గాన్ని ఆయన బోధించారని అన్నారు. ప్రపంచంలో సామాన్య మానవుని గురించి ఆలోచించిన ఏకైక వ్యక్తి గౌతమ బుద్ధుడని వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్,



ప్రసాద్ నాయుడు, చింతపల్లి సుబ్బారావు, జి.కృష్ణమోహన్, బంగారు లక్ష్మి, గౌతమి ఐశ్వర్య తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో సమాంతర మీడియం కొనసాగించాలి

## – యూటీఎఫ్ డిమాండ్




**కాకినాడ,మేజర్‌న్యూస్** : కాకినాడ జిల్లా విద్యాశాఖాధికారి వారి కార్యాలయం ముందు యూటీఎఫ్ కాకినాడ జిల్లా శాఖ అసోసియేట్ అధ్యక్షుడు వి.వి.రమణ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సంక్షేమ పథకం అసోసియేట్ అధ్యక్షుడు ఐ.ప్రసాదరావు ముఖ్య వక్తగా మాట్లాడుతూ నూతన (జాతీయ) విద్యా విధానంలో భాగంగానే ప్రభుత్వ పాఠశాలలో తిరోగమన విధానాలు అమలులోకి వస్తున్నాయి అని తెలిపారు. పాఠశాలలు రేషనలైజేషన్, ఉపాధ్యాయ పోస్టులు తరచూ రేషనలైజేషన్ జరగడానికి ప్రధాన కారణం విద్యా రంగాన్ని ప్రైవేటీకరణ చేయడమే అని తెలిపారు. ముఖ్యంగా మన రాష్ట్రంలో కేవలం ఇంగ్లీష్ మీడియం కొనసాగించడంతో అనేక పాఠశాలల్లో నమోదు తగ్గి, ఉపాధ్యాయ పోస్టులు, పాఠశాలలు రేషనలైజేషన్ (కుదింపు) జరుగుతుంది అని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి చక్రవర్తి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన 117 జీవో రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్ పేరుతో గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను మూసి వేయడం తగదని అన్నారు. ప్రాథమిక పాఠశాలలో 1:20 ప్రతీ ఇరవై మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు, ఉన్నత పాఠశాలల్లో 1:45 ప్రతీ నలభై ఐదు మంది విద్యార్థులకు ఒక సబ్జెక్టు టీచర్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి కోరారు. ఇక త్వరలో జరగబోయే బదిలీలు ప్రమోషన్లో మాన్యువల్ కౌన్సెలింగ్ నిర్వహించాలని, ఖాళీగా ఉన్న అన్ని పోస్టులు ప్రదర్శించాలి అని జిల్లా ప్రధాన కార్యదర్శి నగేష్ తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం విడుదల చేసిన బదిలీలు ప్రమోషన్లో, రేషనలైజేషన్ మార్గదర్శకాల్లో ఉన్న అసంబద్దాలు తొలగించాలి, నూతన మార్గదర్శకాలు జారీ చేయాలని పలువురు వక్తలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తదనంతరం కాకినాడ జిల్లా విద్యాశాఖాధికారి వారికి డిమాండ్లను తెలిపే రిప్రజెంటేషన్‌ను యూటీఎఫ్ నాయకులు చక్రవర్తి, ప్రసాదరావు, నాగేశ్వరరావు అందించారు. జిల్లా విద్యాశాఖాధికారి పి.రమేష్ ధర్నా శిబిరాన్ని సందర్శించి మీ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళతాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు సీతారామరాజు, గోవిందరాజులు, నాగరాజు, సీతారామయ్య, గిరిధర గోపాలరావు, రాజబాబు, శ్రీనివాస్, నాగమణి, అనేక మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎంపిక



**కాకినాడ, మేజర్ న్యూస్** : స్థానిక కాకినాడలోని రాయల్ పార్క్ హోటల్‌లో కాకినాడ జిల్లా నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ నూతన కార్యవర్గంలో గౌరవాధ్యక్షులుగా చుండ్రు గోవిందరాజు, కె.బామిరెడ్డి, ద్వారంపూడి వీరభద్రారెడ్డి, అధ్యక్షులుగా ప్రసాద్ వర్మ, కార్యదర్శిగా ఫణి గోపాల్, కోశాధికారిగా భాస్కర రావు,ఉపాధ్యక్షులుగా ఎమ్.మురళీధర్, పి.ఎస్.గణేష్ కుమార్, సహాయ కార్యదర్శులుగా డా.అద్దాల సత్యనారాయణ,కృష్ణమూర్తి, జగన్నాధ్, సభ్యులుగా కె.వి.బి. కృష్ణం రాజు, యు.రామకృష్ణ, కె.నరసింహారావు, వి.శారదా దేవి, ఎస్.రామ్ మోహనరావు, సిహెచ్. లక్ష్మణ కుమార్, కె.శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. అనంతరం డి.ఏ.ఎన్. ప్రసాద్ వర్మ మాట్లాడుతూ మన జిల్లా నుంచి జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులను తయారుచేయడానికి అవసరమైన మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తామని, మా కార్యవర్గంలో ఎందరో ప్రముఖ క్రీడాకారులు మా ఆశయ సాధనకు తోడ్పాటు అందిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో కాకినాడలోని షటిల్ బ్యాడ్మింటన్‌కోర్టులయాజమాన్యం,కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# బిక్షాటనతో నిరసన తెలిపిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు

## – జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద భిక్షాటన



**కాకినాడ, మేజర్ న్యూస్** : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు సోమవారం వినూత్న రీతిలో రోడ్డుపై భిక్షాటన చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద గత 15 రోజులుగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. కాగా సోమవారం మధ్యాహ్నం కలెక్టర్ కార్యాలయం ముందు రోడ్డుపై వాహనదారుల వద్ద భిక్షాటన చేశారు

# సామాజిక న్యాయం జనసేనతో సాధ్యం

## – జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ బందారు శ్రీనివాస్



**ఆత్రేయపురం, మేజర్‌న్యూస్** : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యమని కొత్తపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బందారు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం రాత్రి మండల పరిధిలోని మెర్లపాలెంలో జరిగిన కార్యక్రమంలో 50 మంది వైఎస్ఆర్సిపి పార్టీని వీడి జనసేన పార్టీలో చేరారు. గ్రామంలోని ఎస్సీ ఎస్టీ, బీసీ సామాజికవర్గాల నుంచి పలువురు మహిళలు యువకులు పార్టీలో చేరారు. వారికి శ్రీనివాస్ జనసేన పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పలువురికి జనసేన కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బందారు బాబి, చేకూరు కృష్ణంరాజు, గ్రామ కోఆర్డినేటర్ రంకిరెడ్డి వినయ్ కుమార్, ఎంపీటీసీ మెర్ల వీరబాబు, రంకిరెడ్డి అశోక్ కుమార్, మెర్ల రామాంజనేయులు, సన్నపు కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీల పరిష్కారంలో అధికారులు భాగస్వాములు కావాలి



**-జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి**

**-అర్జీలు పరిష్కారం దిశగా ...**

**కొత్తపేట,మేజర్‌న్యూస్** : ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పిందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి పేర్కొన్నారు.సోమవారం స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన డివిజన్ స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారుల నుండి వినతులను అధికారులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఒక సమస్య రహదారికి సంబంధించి మరోమూడు సమస్యలు భూసమస్యలు వచ్చేయన్నారు.అర్జీదారులు మండల స్థాయిలో సమస్యలను మండల స్థాయిలో డివిజన్ స్థాయి సమస్యలు డివిజన్ స్థాయిలోని అధికారులకు నివేదించి పరిష్కార తగుమార్గాలు కోరాలన్నారు.అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదుల పరిష్కారం కొరకు సమీపంలోని ఆయా కార్యాలయాలకు వెళ్లి అర్జీలు సమర్పిస్తూ ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలన్నారు.( పజలకి పాలనను మరింత ఈ చేరువచేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల,డివిజనల్, మున్సిపల్ స్థాయిలకు వీకేంద్రీకరించినట్లు తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీదారులు సమర్పించే అర్జీని అధికారులు తమ సొంత సమస్యగా భావించి పరిష్కరించినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరు తుందన్నారు.ఆర్జీని స్వీకరించింది మొదలు నిర్దేశ గడువులో దరఖాస్తుదారుడు పూర్తిస్థాయి సంతృప్తి చెందేలా సమస్యను పరిష్కరించాలని అధికారులు సూచించారు.వివిధ దశల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,వ్యవహరించాల్సిన తీరుపై సూచనలు చేసి,అధికారుల సందేహాలను ఆమె నివృత్తి చేశారు.ప్రతి శాఖకు మండలస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు గ్రీవెన్స్ రిడ్రసల్ ఆథారిటీగా ఒకరికి బాధ్యతలు అప్పగించడం జరిగిందని,ఆర్జీని కింది స్థాయి అధికారికి అప్ప గించకుండా గ్రీవెన్స్ పరిష్కరించే అధికారే ఆర్జీదారుడితో ఫోన్లో లేదా నేరుగా కలిసి మాట్లాడి,సమస్యను సావధానంగా వినాలన్నారు.సున్నిత అంశాల్లో నేరుగా కలిసి మాట్లాడటం మంచిద న్నారు.మండలస్థాయిలో ఎంపీడీవో,తహసీల్దార్,తదితర అధికారులు ఆర్జీల పరిష్కారంలో ప్రత్యక్ష భాగస్వాములు కావాలని స్పష్టం చేశారు.అప్పుడే ఆర్జీల పరిష్కా రంలో నాణ్యతతో పాటు సంతృప్తి స్థాయి పెరుగుతుందన్నారు.క్రిందిస్థాయిలో పరిష్కారానికి వీలులేని వాటిని సరైన విదంగా పై స్థాయికి పంపాల్సి ఉంటుందని,అలాగే అర్జీదారుడికి తెలుగులోస్పష్టమైనవివరణతో ఎండార్స్మెంట్ ఇవ్వాలని సూచించారు .ప్రభుత్వ లక్ష్యాలు,దార్శనికతకు అనుగుణంగా ప్రజా సమస్యల పరిష్కార వేదికను జిల్లావ్యాప్తంగా విజయవంతంగా ముం దుకు తీసుకెళ్లాలని సూచించారు.గడువు దాటిన అర్జీలు లేకుండా ఒకే అంశంపై పదే పదే అర్జీలు నమోదు కాకుండా మెలకువలు పాటించాలన్నారు.అర్జీదారులు టోల్ ఫ్రీ నెంబర్1100 కు ఫోన్ చేసి సమస్యను నమోదు చేయవచ్చునని అదే విధంగా మీకోసం వెబ్సైట్లో కూడా దరఖాస్తు చేసుకొన వచ్చునని,దరఖాస్తు యొక్క పరిష్కార స్థితి ని తెలుసుకునేందుకు 1100 ఫోన్ చేసి సంప్రదించవచ్చునని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట ఆర్డిఓ పి.శ్రీకర్ తహశీల్దార్ వై.రాంబాబు,ఎంపీడీవో ఎమ్.నరేష్ కుమార్,గన్నవరం కొత్తపేట సిడిపివోలు, ట్రాన్స్కో ఏడి ఇ.రాజు,డివిజన్ స్థాయి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# అలరించిన అన్నమాచార్య సంకీర్తనలు



**పిఠాపురం,మేజర్‌న్యూస్** : పిఠాపురంలో వేంచేసియున్న తిరుమల తిరుపతి దేవస్థానముల శ్రీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో తాళ్ళపాక అన్నమాచార్యుల వారి జయంతి మహోత్సవం వైభవంగా జరిగింది. అన్నమాచార్యుల వారి కీర్తనలను ఆకొండి వెంకట్రావు, వారి శిష్య బృందం, వింజమూరి గాయత్రి వారి శిష్య బృందం మరియు పరకాల సుబ్బరాయ శర్మ, వారి శిష్య బృందం గానం చేసి మైమరపించారు.

సప్తగిరి సంకీర్తన గానంలో సుమారు ఏభై మంది కళాకారులు పాల్గొని స్వామివారికి స్వరార్చన చేసారు. వయోలిన్ పై పురాణం గణపతి రావు, రాజమండ్రి, మృదంగంపై గట్టి కృష్ణ కాంత్, పిఠాపురం (దుబాయ్) చక్కటి సహకారాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి గట్టి శ్రీ కృష్ణ దేవరాయలు, బాదం సూర్యప్రకాశరావు దంపతులు, వెన్నపు చక్రధరరావు, కొండేపూడి శంకర్రావు, సిసిఆర్టి ప్రసాద్, తటవర్తి సుబ్బారావు శ్రీపాద లక్ష్మణరావు, నరసింహా చార్యులు మొదలైన సంగీత ప్రియులు హాజరైనారు.

# ఘనంగా సోమలమ్మ అమ్మవారి 7వ వార్షికోత్సవం, జాతర మహోత్సవం

జగ్గంపేట, మేజర్ న్యూస్ : స్థానిక రాజమండ్రి రోడ్డు గవర్నమెంట్ హై స్కూల్ సోమాలమ్మ నగర్ లో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ సోమాలమ్మ తల్లి అమ్మవారి సప్తమ (7వ) వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం అమ్మవారి మూలవిరాట్ కు పంచామృత అభిషేకాలు, విశిష్ట అలంకరణ, కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం అష్టోత్తర శత పౌర్ణమి మహా హెూమం నిర్వహించారు. సాయంత్రం ఐదు గంటలకు ఆలయ కమిటీ సభ్యులు, భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, ముమ్మడివరపు లలిత బాబు, ఆధ్వర్యంలోఅంగరంగ వైభవంగా మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం చేతుల మీదుగా జాతర మహెూత్సవములు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ 9 శుక్రవారముల సోమలమ్మవారి ముడుపు పూజ చేసినచో కోరిన కోర్కెలు సిద్ధిస్తాయని మొదటి శుక్రవారం ముడుపు కట్టి అమ్మవారి వద్ద ఉంచి తొమ్మిది శుక్ర వారాలు అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించి ఆఖరి శుక్ర వారం ఆ ముడుపును పాముల వేయాలని అన్నారు.సోమలమ్మ అమ్మవారి జాతర మహెూత్సవములుడీజే సౌండ్ బాక్సలతో, మిరిమిట్లు కొలిపే విద్యుత్ కాంతులతో, బాణాసంచా



కాల్పులతో గరగల నృత్య ప్రదర్శన, చండా వాయిద్యములు, కాళికా నృత్య ప్రదర్శనలు, గోవిందా నృత్య ప్రదర్శనలతో అంగరంగ వైభవంగా నిర్వహించామన్నారు. 16వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మహా అన్న సమారాధన కార్యక్రమం వేలాది మందికి అన్న ప్రసాదం వితరణ చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జీను మణిబాబు, జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వైఆర్ కె శ్రీనివాస్, బిజెపి ఇన్చార్జ్ దాట్ల కృష్ణ వర్మ, జగ్గంపేట పంచాయతీ సెక్రెటరీ శివఅధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాలపై సమీక్ష



**కొత్తపేట, మేజర్ న్యూస్** : రాబోయే గోదావరి పుష్కరాలు-2027 అత్యంత ఘనంగా వైభవోపేతంగా నిర్వహించేందుకు పుష్కర ఘాట్లను సుందరీకరించాలని స్థానిక శాసనసభ్యులు బండారు సత్యానందరావు అధికారులను ఆదేశించారు.సోమవారం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో గోదావరి పుష్కరాలు -2027 ముందస్తు ఏర్పాట్లపై వివిధ లైన్ డిపార్ట్మెంట్ అధికా రులతో శాసనస భ్యులు సమీక్షించారు.రెవెన్యూ డివిజన్ పరిధిలోని గోదావరి తీరం వెంబడి ఉన్న పుష్కర ఘాట్లను ముందస్తు ఏర్పాట్లలో భాగంగా స్నాన ఘట్టాలను పుష్కర భక్తుల పుణ్య స్నానాలు ఆచరించే విధంగా అను వుగా తీర్చిదిద్దేందుకు సివిల్ పనులకు అంచనాలు రూపకల్పన చేసి నిధులు మంజూరుకు కృషిచేస్తూ అత్యంత సుందరంగా భక్తులు పుష్కర పుణ్య స్నానాలకు అనువుగా తీర్చిదిద్దాలని సూచించారు.అదేవిధంగా భక్తులు తీర ప్రాంతంలో ప్రముఖ ప్రసిద్ధిగాంచిన దేవాలయాలను సందర్శించుకు నేందుకు అవసరమైన ఏర్పాట్లపై కూడా దృష్టి సారించాలని సూచించారు.పుష్కర ఘాట్లు దేవాలయాలుకు వెళ్లే మార్గాలను భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రాకపోకలకు అనువుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ పి.శ్రీకర్,ఎంపీడీవో ఎమ్.నరేష్ కుమార్,తహశీల్దార్ వై.రాంబాబు,డివిజన్ స్థాయి పంచాయతీరాజ్,రహదారులు భవనాల శాఖ,దేవాదాయ ధర్మాదాయ శాఖ,జలవనరుల శాఖ,ఏపీ ట్రాన్స్కో ఇంజనీర్లు,లైన్ డిపార్ట్మెంట్ అధికారులు ఏడు మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# పిఠాపురం పీజీఆర్ఎస్ కు 43 అర్జీలు

**-పాడా పిడి ఏ.చైత్ర వర్షిణి**



**పిఠాపురం,మేజర్‌న్యూస్** : పిఠాపురం ఏరియా డవలప్మెంట్ అథారిటీ (పాడా) కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ఎస్ కార్యక్రమంలో ప్రజల నుంచి 43 అర్జీలు అందాయని పాడా పిడి ఏ. చైత్ర వర్షిణి తెలిపారు. పిఠాపురం పరిసర ప్రాంతాల ప్రజలు నుంచి వివిధ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా పాడా పీడీ చైత్ర వర్షిణి మాట్లాడుతూ... పీజీఆర్ఎస్ కార్యక్రమంలో వివిధ అంశాలపై 43 అర్జీలు అందాయన్నారు. ఇందులో రెవెన్యూ -20, మునిసిపాలిటీ-10, ఇతరములు -13 వచ్చాయని ఆమె తెలిపారు. ఈ అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డ్వామా ఏపీడీ వసంత మాధవి, పిఠాపురం కమిషనర్ కనకారావు, తహసీల్దార్ గోపాల కృష్ణ మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా యనమల జన్మదిన వేడుకలు



**తుని,మేజర్‌న్యూస్** : తేటగుంట తెలుగుదేశం పార్టీ క్యాంప్ కార్యాలయంలో యనమల జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం ఉదయం నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్య యనమల తన పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కేకు కట్ చేసి అందరికీ పంచి ఆనందం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో పార్టీ నాయకులు యనమల జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

## శ్రీ రామకృష్ణ,వివేకానంద బోధనలు

# నేటి సమాజానికి ఎంతో అవసరం



–స్వామి పరిజ్ఞానంద మహారాజ్

సామర్లకోట, మేజర్ న్యూస్ : ప్రతి వ్యక్తి అహంకార మమకారాలు తగ్గించుకొని సహకార గుణం అలవర్చుకోవాలని స్వామి పరిజ్ఞానంద స్వామి పేర్కొన్నారు. శ్రీ శారదా రామకృష్ణ సేవా సమితి 66 వ వార్షికోత్సవ వేడుకలు సామర్లకోట మండలం పెద్దబ్రహ్మదేవం గ్రామంలో సమితి గౌరవాధ్యక్షులు వింజమూరి సుబ్రహ్మణ్య శర్మ అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజమండ్రి శ్రీ రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామి పరిజ్ఞానంద మహారాజ్ తమ అభిభాషణ ప్రసంగంలో ప్రతి వ్యక్తి కోరికలు తగ్గించు కుంటూ తోటి వారికి సాయం చేసే గుణం అలవర్చుకోవాలని తెలిపారు. ప్రతి వ్యక్తి తన సంపాదనలో కొంత సమాజ సేవకు ఉపయోగించాలన్నారు. భగవంతుడు నేలపై నడయాడే ప్రతి వ్యక్తిలోనూ ఉన్నాడు అని పేర్కొంటూ స్వామి వివేకానంద తెలిపినట్లు ఉన్నత విలువలు కలిగి, మానవ సేవే మాధవ సేవ గా భరించాలన్నారు. బ్రహ్మశ్రీ ఇంద్రకంటి సత్యనారాయణ మాట్లాడుతూ సమితి ప్రారంభం నుండి నేటికి సేవకుడిగా ఉండటం రామకృష్ణ కృపగా పేర్కొన్నారు. త్యాగం కరుణ సేవలను ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలన్నారు. వింజమూరి సుబ్రహ్మణ్య శర్మ మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో ఆధ్యాత్మిక సేవ తో పాటు విద్య వైద్య రంగాల్లో కూడా సమితి భాగస్వామ్యం కావడం అభినందనీయమని, మరింతగా యువత అంకిత బావం తో పాల్గొనాలని పేర్కొన్నారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సమితి శాశ్వత కార్యవర్గ సభ్యులు తోటకూర సాయి రామకృష్ణ మాట్లాడుతూ నేటి యువతకు మూర్తి త్రయం రామకృష్ణ పరమహంస, శారదా మాత, వివేకానందల బోధనలు మార్గదర్శకం అన్నారు. ఇతరులకు సాయం చేయడం లోని అనుభూతి ప్రతి ఒక్కరు పొందాలన్నారు. తొలుత సమితి అధ్యక్షుడు తోటకూర గంగాధర్ సమితి కార్యకలాపాల నివేదిక, సమితి ఆవిర్భావ నేపథ్యం వివరించారు.సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ తోటకూర సూర్యనారాయణ, వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు వింజమూరి విశ్వనాథ శర్మల నిస్వార్థ కృషిని, సేవలను వివరించారు.అనంతరం ఇటీవల పదో తరగతి పరీక్షల్లో అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థులను సత్కరించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి వింజమూరి విశ్వనాథ్, సభ్యులు నువ్వుల వెంకట్రాజు, టి వి వి సత్యనారాయణ, నువ్వుల బాబ్జీ, ఏ.సత్యనారాయణ నరసింహారావు, చందవోలు వీర వెంకట సత్యనారాయణ,నువ్వుల సూర్య చంద్ర రావు,మండవిల్లి వెంకట్రావు, తోటకూర నాగమణి,పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# జూనియర్ కాలేజీ నూతన భవనం నిర్మించాలి

–పట్టణానికి స్వచ్ఛమైన మంచినీళ్లు అందించాలి




సామర్లకోట, మేజర్ న్యూస్ : మున్సిపాలిటీ పరిధిలోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దారి కార్యాల మీద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం శాఖ కార్యదర్శి కరణం గోవిందరాజు మాట్లాడుతూ మున్సిపాలిటీలోని జనాభాకు అనుగుణంగా మంచినీటిని శుద్ధి చేసే ఫిల్టర్ల స్థాయిని పెంచి అందరికీ త్రాగునీరుని అందించాలని అన్నారు. ఎండాకాలంలో రంగు మారిన నీటిని సరఫరా చేయడంతో ప్రజలు అనారోగ్యాలు బారిన పడుతున్నారని తక్షణం ఉన్నతాధికారులు స్పందించి మంచినీటిని అందించాలని కోరారు. సామర్లకోట లో ఉన్న జూనియర్ కళాశాల శిథిలావస్థలో ఉందని తేలికపాటి వర్షాలకు క్లాస్ రూములన్నీ తడిచి ముద్ద అవుతున్నాయని తక్షణం జూనియర్ కళాశాలను నిర్మించాలని అన్నారు. మాధాపట్నం రైల్వే గేట్ వద్ద బ్రిడ్జి ను నిర్మించి ట్రాఫిక్కు నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం తాసిల్దార్ గ్రీవెన్స్ లో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు, సిపిఎం నాయకులు బాలం శ్రీనివాస్, కరణం ఏడుకొండలు, సైపురెడ్డి యువరాజు, పసుపులేటి వీరబాబు, బాలం హరిబాబు, చరణ్, చల్లా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లోరెన్స్ నైటింగేల్ సేవలు మరువలేనివి

–పిఠాపురం ప్రభుత్వాసుపత్రి సూపరిండెంట్ డా.సుజాత



పిఠాపురం, మేజర్ న్యూస్ : వైద్య రంగంలో ఫ్లోరెన్స్ నైటింగేల్ సేవలు మరువలేనివని, నర్సుగా ఆమె అందించిన సేవలు అద్భుతమైనవని పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డా. సుజాత అన్నారు. నర్సింగ్ డే (ఫ్లోరెన్స్ నైటింగేల్ జన్మదినం) సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1820 మే 12 న ఇటలీలోని ఫ్లోరెన్స్ నైటింగేల్ జన్మించారని, అందువల్ల ఆమెకు ఫ్లోరెన్స్ అని పేరు పెట్టారని, ఆధునిక నర్సింగ్ వ్యవస్థాపకురాలిగా, గణాంకవేత్తగా, మరియు సామాజిక సంస్కర్తగా పేరుగాంచారని తెలిపారు. క్రిమియన్ యుద్ధంలో గాయపడిన సైనికులకు నర్సింగ్ చేసే బాధ్యతలను ఫ్లోరెన్స్ నైటింగేల్ కు అప్పగించారని, ఆమె నర్సింగ్ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారన్నారు. ఆమె నర్సింగ్ వృత్తిని ఒక శాస్త్రీయ మరియు మానవత్వ లక్షణాలతో కూడిన వృత్తిగా మార్చారని, పరిశుభ్రతకు, మంచి ఆహారం అందించడానికి, మరియు రోగుల శ్రేయస్సును కాపాడటానికి చాలా ప్రాముఖ్యత ఇచ్చారని తెలిపారు. రోగులకు వైద్యులు ఇచ్చే ఔషధం ఎంత ముఖ్యమో, నర్సులు చేసే సేవలు కూడా అంతే ముఖ్యమని ఫ్లోరెన్స్ లైటింగ్ నమ్మేవారని, లేడి విత్ ది లాంప్‌గా ఫ్లోరెన్స్ నైటింగేల్ పేరుగాంచారన్నారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సారా విక్టోరియా, చందన, అంజన్ కుమార్, హెడ్ నర్స్ యేసు, దీవెన కుమారి, నర్సులు సుజిత, ప్రమీల రమాదేవి, జీవిత, నళిని వెంకటలక్ష్మి మరియు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

### మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



రాజానగరం, మేజర్ న్యూస్ : జమ్మూ కాశ్మీర్‌లో ప్రస్తుతమున్న పరిస్థితులలో ప్రధాని మోడీ, సైనికులకు అండగా ఉండాలని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలలో పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే 100 మంది జనసేన శ్రేణులతో కలిసి సోమవారం శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శించుకుని మన దేశ నాయకత్వానికి దైవ బలం, సంకల్ప సిద్ధి కల్పించాలని వేడుకున్నారు. దేవాలయం బయట జయహో భారత్ నినాదాలు చేసారు.

### సేవానిరతికి నిలువెత్తు నిదర్శనం నర్సమ్మలు



కాకినాడ, మేజర్ న్యూస్ : రోగి చికిత్స కోసం చేరిన నాటి నుంచి కోలుకొని తిరిగి వెళ్లే వరకు వెన్నంటి ఉండి సేవలు అందించే నర్సమ్మలు సేవానిరతికి నిలువెత్తు నిదర్శనమని ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ అద్దాల సత్యనారాయణ పేర్కొన్నారు. రమణయ్యపేటలో ఐడిఏ, అదబాల ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ నర్సుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక నర్సింగ్ వ్యవస్థకు పునాది వేసిన ఫ్లోరెన్స్ నైటింగేల్ పుట్టిన రోజైన మే 12న ప్రపంచ నర్సుల దినోత్సవంగా జరుపుకుంటామని అన్నారు. ప్రపంచ ఆరోగ్య రంగంలో నర్సింగ్ వృత్తి కూడా ముఖ్యమైందని అన్నారు. రోగి స్వస్థతకు వైద్యం ఎంత కీలకమైందో నర్సుల పాత్ర కూడా అంతే కీలకమని అన్నారు. శాంతిమూర్తుల్లా కనిపించే నర్సమ్మలు రోగికి చెప్పే ధైర్యం, అందించే ప్రేమ వలన వీరు త్వరగా కోలుకుంటారని అన్నారు. మానసికంగా, భావోద్వేగంగా, కుటుంబ సభ్యుల్లా చివరి నిమిషం వరకు నర్సులు తోడుగా ఉంటారని డాక్టర్ అద్దాల తెలిపారు. డాక్టర్ శ్రీవల్లి మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణలో గుండెకాయ వంటివారైన నర్సమ్మలు అందించే దయ, కరుణ, ఓదార్పు, భరోసా రోగిప్రాణాలకు ధైర్యాన్నిస్తుందని అన్నారు. తొలుతగా ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలకు నూతన వస్త్రాలు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో అదబాల రత్న ప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, చింతపల్లి సుబ్బారావు, ప్రసాద్ నాయుడు, ప్రభ, జి.కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ సత్యదేవుని దర్శించుకున్న యనమల రామకృష్ణుడు



అన్నవరం, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ శ్రీ స్వామివారి సన్నిధికి శాసన మాజీ మంత్రి, మాజీ ఆర్థిక మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు పుట్టినరోజు సందర్భంగా విచ్చేశారు. శ్రీ స్వామి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వీరికి ఆలయ చైర్మెన్ ఐ.వి.రోహిత్, ఆలయ కార్యనిర్వాహణాధికారి వీర్ల సుబ్బారావు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం అందజేయగా చైర్మెన్ ఐ.వి.రోహిత్ శ్రీ స్వామివారి శేష వస్త్రమును, ప్రసాదమును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో కొండలరావు, నక్క సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అవసరాల పిల్లలకు ఉచిత ఉపకరణాలు పంపిణీ





**రామచంద్రపురం, మేజర్ న్యూస్** : ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఉచిత ఉపకరణాలను పంపిణీ చేశారు. సోమవారం రామచంద్రపురం రూరల్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో రామచంద్రపురం నియోజకవర్గంలోని భవితా కేంద్రాలలో విద్యను అభ్యసిస్తున్న పిల్లలకు ఆలింకో సంస్థ ద్వారా ఉచితంగా ఉపకరణాలను పంపిణీ చేసే కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. నియోజకవర్గంలోని కే.గంగవరం, రామచంద్రపురం మండలాల పరిధిలో సుమారు 46 మంది పిల్లలకు ఆలింకో, సమగ్రశిక్ష ద్వారా వీల్ చైర్లు, ఎలక్ట్రిక్ మోపెడ్‌లు, బ్రెయిలీ కిట్లు, వినికిడి పరికరాలు తదితరాలను మంత్రి పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు అవసరమైన పరికరాలను అందజేసిన ఆలింకో సంస్థకు ధన్యవాదాలు తెలిపారు.కూటమి ప్రభుత్వంలోసేవా సంస్థలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమవంతుసహాయం అందించడం అభినందనీయ మన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా మంచానికే పరిమితమైనవారికి ప్రతి నెల 15 వేల రూపాయలు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద అందిస్తుందన్నారు. మంచానికే పరిమితమైన వ్యక్తులకు మరొకరి సహాయం అవసరమవుతున్న నేపథ్యంలో పూర్తిగా ఆ కుటుంబాన్ని దత్తత తీసుకున్నట్లుగా భావించి రాష్ట్ర ప్రభుత్వం 15,000 రూపాయలు పింఛను అందించడం జరుగుతుందన్నారు. మరిన్ని సేవా సంస్థలు ముందుకు వచ్చి ప్రత్యేక అవసరాలు ఉన్న వ్యక్తుల కోసం మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, రామచంద్రపురం ఎంపీడీవో పద్మజ్యోతి, రామచంద్రపురం ఎంఈఓ వీర రాఘవరెడ్డి కేగంగవరం ఎంఈఓనాగరాజు, అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. **తాళ్లపొలం-ఆదివారపుపేట బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన** ..తాళ్లపొలం ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఆదివారపుపేట వరకు కోటి రూపాయల అంచనా విలువతో ఉపాధి హామీ నిధులతో నిర్మిస్తున్న బీటీ రోడ్డుకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం ఆదివారపుపేట గ్రామంలో శంకుస్థాపన చేశారు. పనులు ప్రారంభించి త్వరితగతిన రోడ్డు నిర్మాణ పనులు పూర్తచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ యేసురత్నం, రామచంద్రపురం ఎంపీడీవో పద్మజ్యోతి, ఆదివారపుపేట సర్పంచ్ దొరబాబు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రతి అర్జీ ప్రధానమైనదే: కమిషనర్ కేతన్ గార్గ్

## -ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 29 అర్జీలు స్వీకరణ



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన ప్రతి అర్జీ ప్రధానమైనదేనని.. వాటిని తక్షణం పరిష్కరించాలని కమిషనర్ కేతన్ గార్గ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను సోమవారం నిర్వహించగా.. మొత్తం 29 అర్జీలు వచ్చాయి. వీటిలో రెవెన్యూకి సంబంధించి 4 అర్జీలు రాగా పారిశుధ్యానికి సంబంధించి 1, పబ్లిక్ హెల్త్ కి సంబంధించి 2, టౌన్ ప్లానింగ్ కి సంబంధించి 5, ఇంజనీరింగ్ కి సంబంధించి 8, వార్డు సచివాలయాలకు సంబంధించి 8, మెప్మాకు సంబంధించి ఒకటి ఉన్నాయి. ఈ సందర్భంగా కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ.. నిర్ణీత గడువులోగా అర్జీదారుల సమస్యలను నాణ్యతతో పరిష్కరించాలన్నారు. సోమవారం వచ్చిన అర్జీలు శనివారం నాటికల్లా క్లోజ్ అయ్యేలా.. ఆయా విభాగాల హెచ్ఓడీలు చొరవ చూపాలన్నారు. కొన్ని సందర్భాలలో ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో సమస్యలపై పరిశీలన చేయాల్సి ఉంటుందని.. కనుక వినతులపై అర్జీదారునికి కచ్చితంగా సరైన సమాధానం అందాలని సూచించారు. అలాగే ఫిర్యాదుదారు ఇచ్చిన ప్రతి అర్జీని ఆన్ లైన్ లో నమోదుచేసి.. ఎన్ని రోజుల్లో పరిష్కరించేది రసీదు ఇస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. అనంతరం పెండింగ్ గ్రీవెన్స్ పై ఆరా తీశారు. గతంలో వచ్చిన కొన్ని అర్జీలు ఇప్పటికీ క్లియర్ కాకపోవడానికి గల కారణాలను టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ఆయా సచివాలయ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. ఒక అర్జీదారుని నుంచి వచ్చిన అప్లికేషన్ ఏస్థాయిలోనూ పెండింగ్ ఉండకూడదని ఈ సందర్భంగా తెలియజేశారు.

# మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు



**రావులపాలెం, మేజర్ న్యూస్** : రావులపాలెం తాహసీల్దార్ కార్యాలయం వద్ద రిటైర్డ్ తహసిల్దార్ కొప్పిశెట్టి దుర్గారావు ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సోమవారం ప్రారంభించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మే నెలలో అధిక ఉష్ణోగ్రత వల్ల ఎండలు వేడిమికి బాటసారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అటువంటి వారి దాహార్తిని తీర్చేందుకు రిటైర్డ్ తహసిల్దార్ కొప్పిశెట్టి దుర్గారావు ఆర్థిక సహకారంతో వారి చిన్న కుమారుడు కొప్పిశెట్టి శశికాంత్ జ్ఞాపకర్థం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ నిత్యం తహసిల్దార్ కార్యాలయానికి అధిక సంఖ్యలో ప్రజలు వస్తుంటారని వారి దాహార్తిని తీర్చేందుకు సుమారు ఐదు సంవత్సరాలుగా ఈ మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని నేటి నుండి ఎండలు తగ్గే వరకు ఉచిత మజ్జిగ పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో రావులపాలెం తహసిల్దార్ బి.ఎం.ముక్తేశ్వరరావు, రావులపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుత్తుల పట్టాభిరామారావు ఆత్రేయపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ ) జక్కంపూడి వెంకటస్వామి, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ కోట సోమేశ్, పడాల బుల్లి కొండారెడ్డి, కోట వెంకటేశ్వరరావు, కుడిపూడి వెంకటరమణ, కోనాల అంబేద్కర్, గుర్రాల నాగభూషణం, పసుపులేటి రాధాకృష్ణ, సాధనాల శ్రీనివాసరావు, గుర్రాల రాజు, డిప్యూటీ తాసిల్దార్ నందుల శ్రీనివాసరావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ సూర్యకాంతం, కూటమి నాయకులు, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ప్రతిభా పురస్కార గ్రహీత డా. తురగా



**కాకినాడ, మేజర్ న్యూస్** : శ్రీశ్రీ కళా వేదిక సాహితీ పట్టాభిషేక మహోత్సవాలలో నటుడు, కళాకారులు డా.తురగా సూర్యారావుకు జాతీయ ప్రతిభా పురస్కారం లభించింది. ఏలూరు మహాలక్ష్మి గోపాల స్వామి కళ్యాణ మండపంలో సుమారు 600 మంది పైగా సాంస్కృతిక కార్యక్రమాలు, కవిత గోష్టి, నాటక, నాటికలు, ఏకపాత్రాభినయాలతో అలరించినారు. వివిధ రంగాల వారికి కవిరత్న అక్షరతేజం వివిధరకాల అవార్డ్స్ తో సత్కారం చేశారు. శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ కత్తి మండ ప్రతాప్ కుమార్, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, అధ్యక్షురాలు జి.ఈశ్వరి భూషణం, ప్రధాన కార్యదర్శి డాక్టర్ టి.పార్థ సారధి సారధ్యంలో కాకినాడకు చెందిన కవి, నటులు, డాక్టర్ తురగా సూర్యారావుకి అక్షర తేజం జాతీయ ప్రతిభా పురస్కారంతో సత్కారం చేసి మెమెంటో ప్రజెంట్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందినవారు పాల్గొన్నారు. కాకినాడ చెందిన పోస్టల్ ఎంప్లాయీస్ పెన్షనర్స్, నాయకులు, అభిమానులు పురస్కారం అందుకొన్న సూర్యారావుని అభినందించారు.

# ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు ఆందోళన



**కొవ్వూరు, మేజర్ న్యూస్** : కొవ్వూరు గామన్ బ్రిడ్జిపై ప్రభుత్వం రైతుల వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేయాలంటూ సోమవారం రైతులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వం రైతుల వద్ద 80% ధాన్యాన్ని కొనుగోలు చేశామని ప్రకటించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేసే వరకు ఆందోళన విమరమించమన్నారు. ఈ మేరకు బ్రిడ్జిపై ట్రాఫిక్ నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందిపడ్డారు.


# వైద్య సేవల్లో నర్సులు కీలకం




**కాకినాడ, మేజర్ న్యూస్** : వైద్య సేవల్లో నర్సుల పాత్ర ప్రముఖమైనదని కాకినాడ జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. విటల్ పేర్కొన్నారు. సోమవారం కాకినాడ జీజీహెచ్ లో నైటింగేల్ జన్మదినం, అంత ర్జాతీయ నర్సుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

ఏపీ జీఎన్ఏ కాకినాడ నర్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నైటింగేల్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కాకినాడ జీజీహెచ్ ఈఎన్టీ సెమినార్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

# అంకితభావంతో విధి నిర్వహణలో పనిచేయ్యాలి



**–వన్ స్టాప్ సెంటర్‌లో జాయింట్ కలెక్టర్ నిషాంతి**

**కొత్తపేట,మేజర్‌న్యూస్ :** వన్ స్టాప్ సెంటర్ ద్వారా బాధిత మహిళలకు ఒకే గొడుగు కింద సహాయం మద్దతును అందించేందు కు ఉద్దేశించిన పథకమని ఈ కార్యక్రమం సమర్థవం తంగా అమలు చేయడంలో నూతనంగా ఎంపికైన ఉద్యోగులు విధి నిర్వహ ణలో అంకితభావంతో పనిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషాంతి ఆదేశించారు. సోమ వారం స్థానిక ఆర్డిఓ కార్యాలయం నందు నూతనంగా నియమింప బడిన వన్ స్టాప్ సెంటర్ కాంట్రాక్టు ఉద్యోగులకు నియమాక ఉత్తర్వులు ఆమె పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కేంద్రం మహిళా మరియు శిశు అభివృద్ధి కేంద్ర మంత్రిత్వ శాఖ నేతృత్వంలో పనిచే స్తుందన్నారు హింస శారీరక, లైంగిక, భావో ద్వేగ, మానసిక సమస్యలుఎదుర్కొంటున్న మహిళలకు, వారి వయస్సు, తరగతి, కులం, విద్యా స్థాయి, వైవాహిక స్థితి, జాతి మరియు సంస్కృతితో సంబంధం లేకుండా సహాయం చేయడం. లైంగిక వేధింపులు, లైంగిక దాడి, గృహ హింస, అక్రమ రవాణా, పరువు హత్యలు, యాసిడ్ దాడులకు గురైన మహిళలకు ప్రత్యేక సేవలు అందిం చబడతాయన్నారు.మహిళలకు అనేక రకాల సేవలను ఒకే చోట అందిస్తారని వైద్య సహాయం, బాధ్యత మహిళలకు ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో సహాయం, మానసిక – సాంఘిక మద్దతు మరియు కౌన్సెలింగ్ వంటి సహకారాలు అందిస్తారన్నారు మిషన్ శక్తి పథకంలోని మహిళల సంక్షేమానికి సంబంధిం చిన సేవలను బలపర చడంలో ఈ కార్యక్రమం కీలకమైన ముందడుగు అన్నారు. వన్ స్టాప్ సెంటర్ మహిళలపై జరిగే హింసను ఎదుర్కొనడం లో సమగ్ర మద్దతును సేవలను అందించడంలో వన్ స్టాప్ కేంద్రం కీలక భూమిక పోషిస్తుందన్నారు. సిబ్బంది తమ కర్తవ్యాలను నిబద్ధతతో, పారదర్శకంగా నిర్వహిం చాలని ఆమె సూచించా రు.జిల్లా అధికారులు కూడా మహిళా సాధికా రతను లక్ష్యంగా చేసుకొని సంక్షేమ పథకాల ద్వారా చిట్ట చివరి లబ్ధిదారుని వరకు చేరుస్తూ ప్రభుత్వ ఆశయ సాధన దిశగా ముందడు గు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ పి శ్రీకర్ ఐసిడిఎస్ పిడి శాంతి కుమారి సిడిపివో లు వన్ స్టాప్ కేంద్రం నూతన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మత చాందస తత్వం విడనాడి.. మత సామరస్యం పాటించాలి

**– ఆధ్యాత్మిక పీఠాధిపతి ఉమర్ ఆలీషా**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** మత చాందస తత్వం విడనాడి మతసామరస్యం పాటించాలని విశ్వవిజ్ఞాన ఆధ్యాత్మిక పీఠాధిపతి ఉమర్ ఆలీషా అన్నారు. సోమవారం స్థానిక శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నూతన ఆశ్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వైశాఖ పౌర్ణమి సభలో ఉమర్ ఆలీషా ప్రసంగించారు. మతాలకు, కులాలకు, జాతులకు అతీతంగా అవతారులు, ప్రవక్తలు, సద్గురువులు ప్రభోదించిన జ్ఞాన మార్గం, సేవా మార్గం ఆచరిస్తే శాంతియుత సహజీవనం సాగించి, ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న యుద్దాలు, మారణ హోమం నివారించ వచ్చున్నారు. శ్రీ రాముడు, శ్రీకృష్ణుడు, మహమ్మదు ప్రవక్త, యేసు క్రీస్తు, బుద్ధుడు, రామానుజాచార్యులు, ఆది శంకరాచార్యులు, ఈ పీఠం సద్గురువులు ప్రభోధం చేయు త్రయీ సాధన అనే తాత్విక జ్ఞానము పొంది, తాత్విక జీవన మార్గం లో నడుచుకొంటే కోట్లాది రూపాయలు వెచ్చించినా పొందలేని తృప్తిని, శాంతిని పొందుటయే కాక, మానవత్వం ఈశ్వరత్వం గా పొందవచ్చున్నారు. నా మొక్క నా శ్వాస అనే యజ్ఞం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ 3 మొక్కలు నాటాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు, సెంట్రల్ కమిటీ సభ్యులు ఏవీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గోరింటలో ఘనంగా అన్నమాచార్యులు జయంతి వేడుకలు



**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం మండలం, గోరింట గ్రామంలో సోమవారం ప్రముఖ వాగ్గేయకారులుఅన్నమాచార్యులు జయంతిని పురస్కరించుకుని శ్రీకృష్ణగణపతి శ్రీయు కాశీ వాయులింగేశ్వర ఆలయాల వద్ద ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా శ్రీ విఘ్నేశ్వర భజన కళాకారుల సంక్షేమ సంఘ సభ్యులు సూచనల మేరకు గ్రామ పురోహితులు గోవిందవర్జుల పర్యవేక్షణలో శ్రీశివరామ బాలభక్త భజన సమాజం అధ్యక్షులు పచ్చిపాల ప్రసాదరావు ఆధ్వర్యంలో శ్రీ షిరిడిసాయి మహిళా భజన సమాజం సభ్యులు పాల్గొని అన్నమాచార్యులు కీర్తనలు ఆలపించారు. ఈ సందర్భంగా శివరామ బాలభక్త భజన సమాజం ప్రసాదరావు మాట్లాడుతూ ప్రతీ గ్రామ దేవాలయలలో నిత్య పూజలతో పాటు కనీసం వారానికి ఒక రోజైన భక్తి భజనలు నిర్వహించాలని, గ్రామంలో ఉన్న ప్రతీ ఒక్కరూ ఆలయాలకు వచ్చి నామ సంకీర్తన చేసే విధంగా కృషి చేయాలని ఆయనకోరారు.ఈ కార్యక్రమం లో పోతిరెడ్డి బుజ్జి, నాయుడు సూర్యప్రకాశరావు, ఇంటి రాజు, మహిళా భజన సమాజం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా శ్రీరామాం జనేయ భజన సమాజం ఆధ్వర్యంలో పెద్దాపురంలో బంగారమ్మ గుడిలో అన్నమాచార్యులు జయంతిని పురస్కరించుకుని భజన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు భజన సమాజ సభ్యులు, కవులు, భక్తులు, పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో కరువైన శాంతి భద్రతలు

**–మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా**

**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందని వైసీపీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా విమర్శించారు. సోమవారం రాజమండ్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు విడుదల రజని విషయంలో పోలీసులు వ్యవహరించిన తీరు శోచనీయమన్నారు. కూటమి ప్రభుత్వంలో శాంతిభద్రతలు కరువయ్యాయని ఆరోపించారు. దేశ ప్రజలంతా యుద్ధం గురించి చర్చించుకుంటుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రం వైఎస్సార్సీపీ నేతలను ఎలా అణగదొక్కాలని ఆలోచిస్తున్నారని అంటూ మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఆరోపించారు. బాధ్యతాయుతమైన పోలీసు వ్యవస్థలో ఉండి అధికారంలో ఉన్న పార్టీకి కొమ్ము కాయడం మంచి పరిణామం కాదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'మాజీ మంత్రి విడుదల రజినిపై పోలీసులు ప్రవర్తించిన తీరుని ఖండిస్తున్నామని తెలిపారు. మాజీ మంత్రి, మహిళ అని కూడా చూడకుండా సీఐ ప్రవర్తించిన తీరు దారుణమని అన్నారు. ఖాకీ చొక్కా వేసుకోగానే రాష్ట్రానికి సుప్రీం అనుకుంటున్నారేమో అర్థంకావడం లేదన్నారు. బాధ్యతాయుతమైన పోలీసు వ్యవస్థలో ఉండి అధికారంలో ఉన్న పార్టీకి కొమ్ము కాయడం మంచి పరిణామం కాదన్నారు. దేశ ప్రజలంతా యుద్ధం గురించి చర్చించుకుంటుంటే వైఎస్సార్సీపీ వారిని ఎలా అణగదొక్కలా అని చంద్రబాబు ఆలోచిస్తున్నారని పేర్కొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 4 అర్జీలు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి 4 అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు.ఈ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీఓ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ కార్యాలయ ఏఓ మైథిలి, హౌసింగ్ ఏఇ రవిశంకర్, హెచ్.డబ్ల్యూ.ఓ అబ్బులు, డివిజన్‌లోని వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# పల్ల శ్రీనివాస్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యాదవ్ సంఘం నాయకులు



**ఎటపాక, మేజర్‌న్యూస్ :** గాజువాక ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పళ్ళ శ్రీనివాస్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గుండాల గ్రామానికి చెందిన యాదవ సంఘం నాయకులు రాచూరి చంద్రశేఖర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా పక్షాన ఉంటూ, నిత్యం ప్రజా సేవలోనే నిమగ్నమైనటువంటి బహుముఖ ప్రజ్ఞాశాలి, మృదు స్వభావి అయినటువంటి పళ్ళ శ్రీనివాస్ యాదవ్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, ప్రజల ఆశీస్సులు ఎప్పుడూ పొందుతూ ఉండాలని ఆయన ఆ దేవుడుని కోరారు. పల్లా శ్రీనివాస్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా మండలంలో రచూరి చంద్ర శేఖర్ పలు సేవ కార్యక్రమాలు చేపట్టారు.

# అన్నవరప్పాడు వెంకన్న చక్రస్థానంతో పునీతులైన భక్తజనం

**–ఉత్సవాల చివరి రోజు భారీగా తరలివచ్చిన భక్తజనం**

**–స్వామివారిని దర్శించుకున్న బిజెపి ఎమ్మెల్సీ సోము వీర్రాజు**

**పెరవలి,మేజర్‌న్యూస్ :** అన్నవరప్పాడు గ్రామంలో జాతీయ రహదారి ప్రక్కన వేంచేసి యున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్యకళ్యాణ మహోత్సవాలు మే 12వ తేదీ సోమవారంతో ముగిసాయి. వెంకన్న కళ్యాణ మహోత్సవాలలో భాగంగా చివరి రోజు మే 12వ తేదీ సోమవారం శ్రీవారికి చక్రస్థానం మహా వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి శ్రీ స్వామివారికి సంకల్పం, మహాశాంతిహోమం, ధ్వజావరోహణ నిర్వహించారు. శ్రీ స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఆలయ ఆవరణలోకి తీసుకొని వచ్చి భక్తుల జయ జయ ధ్వనాలు గోవింద నామాలు మారుమోగుతుండగా పంచామృతాలతో విశేషంగా శ్రీ స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అర్చక స్వాములు శ్రీ స్వామివారి ఉత్సవ విగ్రహాలను శిరస్సుపై ధరించి దేవాలయానికి ఈశాన్య మూలనున్న పవిత్ర కోనేటిలో చక్రస్థానం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. శ్రీవారి మీద చిరుజల్లు స్థానాలు ఏర్పాటు చేశారు.భక్తులందరూ చిరుజల్లు స్థానాలు చేసి పునీతులయ్యారు. మహాశాంతి హోమంలో ఆలయ ఈవో మీసాల రాధాకృష్ణ మహాపూర్ణాహుతిని నిర్వహించి భక్తులచే హోమ ప్రదక్షిణాలు చేయించారు. ఉత్సవాల చివరి రోజు భారీగా భక్తజనం తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. బిజెపి ఎమ్మెల్సీ సోము వీర్రాజు అన్నవరప్పాడు వెంకన్న ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకు న్నారు. ఆలయ అధికారులు ఎమ్మెల్సీ సోము వీర్రాజుకు పూర్ణకుంభ స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.





# తాగు నీటి సరఫరా నిలుపుదల

**కాట్రేనికోన, మేజర్‌న్యూస్ :** కాట్రేనికోన మండలం పరిధిలోని కందికుప్ప కూడలిలో ప్రధాన రహదారి దిగువన మంచినీటి పైప్‌లైన్ పగిలిపోయింది. ఈ నేపథ్యంలో మరమ్మతులు చేపట్టినట్లు ఆర్.డబ్ల్యూ.ఎస్. జేఈ సుబ్రహ్మణ్యం సోమవారం తెలియజేశారు. ఆర్.డబ్ల్యూ.ఎస్. జే.ఈ స్కీమ్ పరిధిలో ఈ నెల 13,14 తేదీల్లో రెండు రోజుల పాటు తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఈ కారణంగా కందికుప్ప, దొంతికుర్రు, పల్లం, పల్లంకుర్రు, బ్రహ్మసమేద్యం తాగునీటి సరఫరా ఉండదన్నారు.

# ప్రజలకు పాలన మరింత చేరవ చేయడమే పిజిఆర్ఎస్

**-జాయింట్ కలెక్టర్ నిషాంతి**



**కొత్తపేట,మేజర్‌న్యూస్ :** ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పిందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి పేర్కొన్నారు . సోమవారం స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన డివిజన్ స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్య క్రమంలో నలుగురు అర్జీదారుల నుండి విన తులను అధికారులుస్వీకరించారు. సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఒక సమస్య రహదారికి సం బంధించి మరోమూడు సమస్యలు భూసమస్యలు వచ్చేయన్నారు అర్జీదారులు మండల స్థాయిలో సమస్యలను మండల స్థాయిలో డివిజన్ స్థాయి సమస్యలు డివిజన్ స్థాయిలోని అధికారులకు నివేదించి పరిష్కార తగు మార్గాలు కోరాలన్నారు అర్జీదారులు ఈ విష యాన్ని గమనించి తమ ఫిర్యాదుల పరిష్కారంకొరకు సమీపంలోని ఆయా కార్యాలయాలకు వెళ్లి అర్జీలు సమర్పిస్తూ ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగపరుచు కోవాలన్నారు ప్రజలకి పాలన ను మరింత ఈ చేరువ చేయడానికి ప్రజా ఫిర్యా దుల పరిష్కార వ్యవస్థను మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిలకు వికేంద్రీకరించినట్లు తెలి పారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీదారులు సమర్పించే అర్జీని అధికారులు తమ సొంత సమస్యగా భావిం చి పరిష్కరించినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరు తుందన్నారు. ఆర్జీని స్వీకరించింది మొదలు నిర్దేశ గడువులో దరఖా స్తుదారుడు పూర్తిస్థాయి సంతృప్తి చెందేలా సమ స్యను పరిష్కరించాలని అధికారులు సూచించారు వివిధ దశల్లో తీసుకోవా ల్సిన జాగ్రత్తలు, వ్యవ హరించాల్సిన తీరుపై సూచనలు చేసి, అధి కారుల సందేహాలను ఆమె నివృత్తి చేశారు ప్రతి శాఖకు మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు గ్రీవెన్స్ రిడ్రసల్ ఆథారిటీగా ఒకరికి బాధ్యతలు అప్పగించడం జరిగిందని, ఆర్జీని కింది స్థాయి అధికారికి అప్ప గించకుండా గ్రీవెన్స్ పరిష్కరించే అదికారే ఆర్జీదారుడితో ఫోన్లో లేదా నేరుగా కలిసి మాట్లాడి, సమస్యను సావధానంగా వినాలన్నారు. సున్నిత అంశాల్లో నేరుగా కలిసి మాట్లాడటం మంచిద న్నారు. మండలస్థాయిలో ఎంపీడీవో, తహసీల్దార్, తదితర అధికారులు ఆర్జీల పరిష్కారంలో ప్రత్యక్ష భాగస్వాములు కావాలని స్పష్టం చేశారు. అప్పుడే ఆర్జీల పరిష్కా రంలో నాణ్యతతో పాటు సంతృప్తి స్థాయి పెరుగు తుందన్నారు. కిందిస్థా యిలో పరిష్కారానికి వీలులేని వాటిని సరైన విదంగా పై స్థాయికి పంపాల్సి ఉంటుందని, అలాగే అర్జీదారుడికి తెలుగులో స్పష్టమైన వివ రణతో ఎండార్స్మెంట్ ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యాలు, దార్శ నికతకు అనుగుణంగాక ప్రజాసమస్యల పరిష్కార వేదికను జిల్లావ్యాప్తంగా విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని సూ చించారు. గడువు దాటిన అర్జీలు లేకుండా ఒకే అం శం పై పదే పదే అర్జీలు నమోదు కాకుండా మెలకువలు పాటించాల న్నారు అర్జీదారులు టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు ఫోన్ చేసి సమస్యను నమోదు చేయవచ్చునని అదే విధంగా మీకోసం వెబ్సైట్లో కూడా దరఖాస్తు చేసు కొన వచ్చునని, దరఖాస్తు యొక్క పరిష్కార స్థితి ని తెలుసుకునేందుకు 1100 ఫోన్ చేసి సంప్రదిం చవచ్చుననిఆమె సూచిం చారు ఈ కార్యక్ర మంలో కొత్తపేట ఆర్డిఓ పి శ్రీకర్ తాహసిల్దార్ వై రాం బాబు ఎంపీడీవో ఎం నరేష్ కుమార్ గన్నవరం కొత్తపేట సిడిపివోలు ట్రాన్స్కో ఏ డి.ఇరాజు డివిజన్ స్థాయిఅధికారులు సిబ్బంది పాల్గొ న్నారు.

# వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి విరాళాలు



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి సోమవారం అనకాపల్లి అడ్డగర్ల శ్రీనివాసరావు కనకమహాలక్ష్మి దంపతులు రూ.లక్ష; పెనుగొండకు చెందిన డి.ఆర్. అసు సత్య, అసు విగ్నేశ్వరరావు, భరత గాయత్రి లు రూ.30,116లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయం మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సూపర్నెంట్ రాంబాబు స్వామివారి చిత్రపటాలు అందించారు.

# వినతులను సకాలంలో పరిష్కరించండి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులను నాణ్యతతో, అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా సకాలంలో పరిష్కరించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, జిల్లా పరిషత్ సీఈఓ వివి లక్ష్మణరావు, హౌసింగ్ పీడీ ఎన్.వీ.వీ. సత్యనారాయణ, సిపిఓ త్రినాద్, ఇతర అధికారులతో కలిసి హాజరై, కాకినాడ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, మత్స్యకార భరోసా, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం వంటి అంశాలకు చెందిన మొత్తం 373 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారుల అర్జీలు పరిష్కరించేటప్పుడు జిల్లా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి మాత్రమే ఎండార్స్‌మెంట్ వెయ్యాలని ఆయన సూచించారు. సక్రమంగా పరిష్కరించని వాటిని రెండు స్థాయిలలో ఆడిట్ జరిపి మరల రీఓపెన్ చేస్తారని అలా ఎక్కువ దరఖాస్తులు రీఓపెన్ చేసిన శాఖ అధికారులకు మెమోలు జారీ చేయడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం.ఎపి.జివోవి.ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. అర్జీదార్లు వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని కాకినాడ జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ ఇంటి పన్నుల బిల్లులతో దోపిడీ

**- తూరంగి పంచాయతీ సిబ్బందిపై ఫిర్యాదు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నకిలీ ఇంటి పన్నుల బిల్లులతో యదేచ్ఛగా దోపిడీ చేశారని అందుకు సంబంధించి కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామపంచాయతీ సిబ్బందిపై సోమవారం కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు ఫిర్యాదు అందింది. తూరంగి గ్రామపంచాయతీ సిబ్బంది చర్యలకు పాల్పడ్డారంటూ తూరంగి మాజీ ఎంపీటీసీ పితాని వెంకటరాము జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా చేతికి ఫిర్యాదుని ఇచ్చారు. నకిలీ బిల్లులు తయారుచేసి వాటిపై పూర్వ బిల్ కలెక్టర్ సంతకాలు చేసి వాటిని వినియోగదారులకు అందించారు. ఈ విషయం సుమారు రెండు నెలల క్రితం గ్రామపంచాయతీ కార్యదర్శికి తెలిసినా మిన్నకుండిపోయారంటూ రాము చెప్పారు. ఈ వ్యాపారంలో లక్షలాది రూపాయలు దోపిడీ జరిగిందని, దానిపై తక్షణ విచారణ చేసి బాధ్యులైన వారిపై చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్కు పితాని రాము తెలియజేశారు. ఆ నకిలీ బిల్లులపై సంతకాలు ఉన్న బిల్ కలెక్టర్ని తూరంగి గ్రామానికి గుమస్తాగా తిరిగి డిపిఓ ఆదేశాలు ఇవ్వడం మరొక తప్పు చేస్తున్నారంటూ జాయింట్ కలెక్టర్కి పితాని వివరించారు.

# ఎక్సైజ్ దాడులలో 5200 లీ. బెల్లపు ఊట ధ్వంసం




**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** కాకినాడ డిప్యూటీ కమీషనర్ ఆదేశాల మేరకు కాకినాడ ఇ.ఎస్.టి.ఎఫ్, పెద్దాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి.అర్జునరావు ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో పెద్దాపురం సర్కిల్ పరిధిలోని గండేపల్లి మండలంలోని తాళ్ళూరు గ్రామంలో సారాయి తయారీకి నిల్వ ఉంచిన సుమారు 5200 లీ. బెల్లపు ఊట ధ్వంసం చేయడం జరిగిందని, అలాగే 210 కె.జి. నల్ల బెల్లపు పౌడర్‌ను స్వాధీనపర్చుకుని ఒక నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని, ఆరుగురిని ఇన్‌వాల్వ్ చేయడం జరిగిందని, ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి.అర్జునరావు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సైలు చిట్టిబాబు, నరసింగరావులు మరియు ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్పోకెన్ ఇంగ్లీష్, పుస్తక పఠనంపై విద్యార్థులకు అవగాహన



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతులలో భాగంగా గ్రంథాలయంలో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా సోమవారం ఉపాధ్యాయులు విద్యార్థులకు పుస్తక పఠనం, కథలు చెప్పడం, స్పోకెన్ ఇంగ్లీష్, వివరించడంజరిగింది. ఈకార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది సింగం బుల్లియ్య, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు మృతి



**రాజవొమ్మంగి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గొబ్బిలిమడుగు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న ఈక గోపి సోమవారం సాయంత్రం మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. గోపి తీవ్ర ఆస్వస్థతకు గురి కావడంతో కాకినాడ లో ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో వైద్యం పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. గోపికి భార్య, ఇరువురు కుమార్తెలు, ఒక కుమారుడు కలరు. గోపి మృతితో స్వగ్రామం నెల్లిమెట్ల గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.